మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 29.9.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 95 ‖ వెల (Price) రూ.8.00 | ద్వాదశి

ఆదివారం, సూర్యోదయం: 6-06, సూర్యాస్తమయం: 6-06. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం కృష్ణ పక్షం తిథి: ద్వాదశి సాయంత్రం 4-48 వరకు. నక్షత్రం: మఖ పూర్తి. వర్జ్యం: సాయంత్రం 4-59 నుంచి సాయంత్రం 6-45 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-35 నుంచి సాయంత్రం 6-05 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-28 నుంచి సాయంత్రం 5-17 వరకు. అమృతకాలం: రాత్రి 3-38 నుంచి తెల్లవారుజామున 5-25 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



- భారతీయులకు హెచ్-1బీ నిబంధనలు కఠినం
- అమెరికాలో 'హెలెనా' బీభత్సం.. 52 మంది మృతి
- హర్యానా ఎన్నికల్లో ఉచితాలతో ఓట్ల వేట
- సీసీటీవీ నిఘాలో సీబీఎస్ఈ పరీక్షలు
- నన్ను జైలుకు పంపే కుట్ర: కుమారస్వామి

..లోపలి పేజీల్లో

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..




తెలంగాణభవన్‌లో బాధితుల గోడు విని భావోద్వేగానికి గురైన మాజీ మంత్రి హరీశ్‌రావు

# తెలంగాణ జనతా గ్యారేజ్



## ఇక్కడ బాధితులకు భరోసా.. రక్షణ ఇవ్వబడును

కరుణ లేని కాంగ్రెస్ సర్కారు ఎక్కడ తమ ఇండ్లను కూల్చుతుందోనన్న భయంతో నాలుగైదు రోజులుగా కంటిమీద కునుకులేకుండా.. కంటికి మంటికి ధారగా ఏడుస్తూ వణుకుతున్న మూసీ నిర్వాసిత బాధితులు తెలంగాణ జనతా గ్యారేజ్ అయిన తెలంగాణ భవన్‌కు శనివారం తండోపతండాలుగా తరలివచ్చారు. కంటికి రెప్పయి కాపాడుకునే బీఆర్‌ఎస్‌తోనే తమకు భరోసా దొరుకుతుందన్న నమ్మకంతో బరువెక్కిన గుండెలపై పిల్లాపాపలను ఎత్తుకొని ఉదయాన్నే పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి ఎదుట తమ గోడు వెళ్లబోసుకుంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. వారి దుఃఖా న్ని చూసి చలించిపోయిన హరీశ్, సబిత సైతం కంటతడి పెట్టుకున్నారు. బాధితుల ఆక్రందన ఆసాంతం విని భరోసా ఇచ్చారు. ఆందోళన చెందవద్దని, బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని, న్యాయం జరిగేదాకా పోరాటం చేస్తామని, బాధితులపై పైసా భారం పడకుండా న్యాయ సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.








శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ నేతలు హరీశ్, సబితలను కలిసి తమ గోడు వెళ్లబోసుకుని కన్నీటి పర్యంతమవుతున్న బాధితులు

## మూసీలో పారేవి నీళ్లు కాదు.. పేదల రక్తం

### హైడ్రా.. హైడ్రోజన్ బాంబులా ఉంది.. అందరినీ నిద్రకు దూరం చేస్తున్నది

### బాధితులకు బీఆర్‌ఎస్ రక్షణ .. మా తలుపులు తెరిచే ఉంటాయి: హరీశ్

- బరువెక్కిన గుండెలతో బీఆర్‌ఎస్ ఆఫీసుకు మూసీ, హైడ్రా కూల్చివేతల బాధితులు
- పిల్లలతో సహా తరలివచ్చిన కుటుంబాలు
- గోడు వెళ్లబోసుకుంటూ మహిళల కన్నీళ్లు
- చలించిపోయి హరీశ్, సబిత కంటతడి
- న్యాయ సహాయం చేస్తామని హామీ
- బుల్డోజర్ పాలనపై రాహుల్ ఏం చెప్తరు?
- మూసీపై అఖిలపక్ష భేటీ పెట్టాలి: హరీశ్
- మూసీ ప్రాంతాల్లో నేడు బీఆర్‌ఎస్ పర్యటన
- ఫోన్‌చేస్తే బుల్డోజర్ల కంటే ముందే మేం వచ్చేస్తం: సబితాఇంద్రారెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 28 (నమస్తే తెలంగాణ): మూసీ సుందరీకరణ పేరుతో అందులో గోదావరి నీళ్లు పారిస్తామని అంటున్నారని, కానీ అందులో పారేది పేద, మధ్య తరగతి ప్రజల రక్తమని మాజీమంత్రి హరీశ్‌రావు ఆక్షేపించారు. హైడ్రా.. హైడ్రోజన్ బాంబులా మారి ఎవరినీ కంటినిండా నిద్రపోనియ్యడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ బాధితులు అధైర్య పడొద్దని, వారికి బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని, అవసరమైన న్యాయ సహాయం అందిస్తామని ధైర్యం చెప్పారు. మూసీ పరీవాహక ప్రాంతాలకు › 2వ పేజీలో

# 870 కోట్ల ఆర్థిక అక్రమాలు?



### రెండోరోజూ కొనసాగిన తనిఖీలు.. రహస్యంగా రెండుచోట్ల ఈడీ సోదాలు

### భారీగానే దొరికిన నోట్ల కట్టలు.. డబ్బు ఎక్కడిది? ఎవరికి పంపుతున్నారంటూ విచారణ

### రాఘవ ప్రైడ్‌లో తరలింపులపై ఈడీ ఆరా.. నేడు ఈడీ నుంచి అధికారిక ప్రకటన?

**ఎలక్ట్రిక్ కంపెనీతో భారీ స్కెచ్?**

- ఆ కంపెనీకి 'రాఘవ'కు మధ్య ఆర్థిక లావాదేవీలు
- ఇరు కంపెనీల భాగస్వామ్యంతో మనీలాండరింగ్
- ఆ ఎలక్ట్రిక్ కంపెనీకి 9 దేశాలతో సంబంధాలు
- కస్టమ్స్, ఈడీ దర్యాప్తులో కొత్త కోణాలు

› 12

**రూ.7 కోట్ల వాచీలు ఎవరెవరికి?**

- సింగపూర్ నుంచి 12 వాచీల కొనుగోలు
- కంపెనీ డబ్బు హవాలా రూపంలో చెల్లింపు
- స్వయంగా వాచీలు తెచ్చిన ముఖ్య నాయకుడు
- వాచీలు ఎవరెవరికి ఇచ్చారో ఆరా తీస్తున్న ఈడీ?


**ఆ కాంట్రాక్ట్ ఎలా దక్కింది?**

- నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు దక్కడంపై ఈడీ ఆరా?
- మేఘాతో లోపాయికారి ఒప్పందాలపైనా నజర్

**భోగారంలో అక్రమ మైనింగ్!**

- రోడ్డు పనుల కోసం యథేచ్ఛగా మట్టిని తోడేస్తున్న పొంగులేటి బినామీలు
- ఉన్నతస్థాయి ఒత్తిడితో వదిలేసిన అధికారులు?

› 12



**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇండ్లు, ఆఫీసుల్లో జరిపిన సోదాల్లో భారీగా నగదును గుర్తించినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. లగ్జరీ వాచీల స్మగ్లింగ్, యూరో ఎగ్జిం బ్యాంకు గ్యారెంటీలు, టీడీఎస్ ఎగవేత, అక్రమాస్తులు, రాఘవ కన్‌స్ట్రక్షన్స్, ఎలక్ట్రిక్ కంపెనీల లావాదేవీల వ్యవహారం.. ఇలా సుమారు రూ.870 కోట్ల మేర లావాదేవీలపై ఈడీ అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం.**

హైదరాబాద్, సెప్టెంబర్ 28 (నమస్తే తెలంగాణ): రెండు రోజుల పాటు మంత్రి పొంగులేటి నివాసాలు, ఆఫీసులపై జరిగిన సోదాల్లో అక్రమ లావాదేవీలకు సంబంధించిన పత్రాలు ఈడీ తీసుకెళ్లిందని, వాటిని అధ్యయనం చేయాల్సి ఉంటుందని విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. అనేక కంపెనీలు ఉండటం, అనేక మార్గాల్లో లావాదేవీలు జరగడంతో ఎంతమేర అక్రమాలు జరిగాయనేదానిపై తుది నిర్ధారణకు రాలేకపోతున్నారని చెప్పుకుంటున్నారు. అందుకే ఈడీ నుంచి ఇప్పటివరకు అధికారికంగా నోట్ విడుదల కాలేదని అంటున్నారు. మరో వైపు.. సోదాల్లో భారీగా సొమ్ము పట్టుబడి ఉండొచ్చని ప్రచారం జరుగుతున్నా.. ఇప్పటివరకు నిర్ధారణ కాలేదు. ఎక్కడ రెయిడ్ చేసినా రూ.కోట్ల నగదు దొరికిందని పేరు వెల్లడించడానికి ఇష్టపడని ఓ అధికారి తెలిపారు. ఇంత భారీస్థాయిలో దొరికిన నగదు ఎక్కడిది? మంత్రి ఇంటి వరకూ ఎలా వచ్చింది? ఈ మొత్తాన్ని ఎక్కడికి పంపుతున్నారని నిగ్గు తేల్చే పనిలో ఈడీ అధికారులు ఉన్నారు. కొన్ని రాష్ట్రాలకు ఎన్నికలు జరుగుతున్న వేళ.. కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక ఆధారంగా ఉన్న రెవెన్యూ శాఖ మంత్రి ఇంట్లో ఇంత భారీ మొత్తంలో నగదు దొరకడంపై పలు రకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈడీ అధికారులు శుక్రవారం జరిపిన సోదాల్లో కీలక సమాచారం దొరకగా.. శనివారం కూడా అత్యంత రహస్యంగా, ఎలాంటి భద్రత లేకుండా మరో రెండు చోట్ల సోదాలు చేపట్టారు. అయితే, సోదాలు ఎక్కడ జరిగాయన్నది మాత్రం చాలా గోప్యంగా ఉంచారు. సోదాలు ఇటు › 12వ పేజీలో

## హైడ్రా భయంతోనే ముగ్గురి బలవన్మరణం

- ఇల్లు కూలుస్తరనే బుచ్చమ్మ ప్రాణాలిడిసింది › 2
- పేదలను పొట్టన పెట్టుకుంటున్న కాంగ్రెస్ సర్కార్
- కూల్చివేతకు ముందే ప్రత్యామ్నాయం చూపాలి
- గాంధీ దవాఖాన వద్ద బుచ్చమ్మకు హరీశ్ నివాళులు

## భగ్గుమన్న పశ్చిమాసియా



- ఇజ్రాయెల్ దాడుల్లో హెజ్బొల్లా చీఫ్ నస్రల్లా హతం
- సురక్షిత ప్రాంతానికి ఇరాన్ అధ్యక్షుడు అలీ ఖమేనీ
- ఇజ్రాయెల్‌పై ఇరాన్‌లో వెల్లువెత్తిన నిరసనలు
- ఇజ్రాయెల్‌లో అదనపు బలగాలు.. స్వదేశానికి బెంజమిన్ నెతన్యాహు

› 11









## విదుషీమణి విజయ భారతి కన్నుమూత

- ప్రముఖులు, సాహితీవేత్తల సంతాపం
- దళితచైతన్య రచనలు, తెలుగు అకాడమీ డైరెక్టర్‌గా ఎనలేని సేవలు
- మాజీ సీఎం కేసీఆర్ సంతాపం

› 7





వరి పంటను పరిశీలిస్తున్న ఏఈవోలు (ఫైల్)

## ఏఈవోల పెన్‌డౌన్?

- డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వే చేయలేమని స్పష్టీకరణ
- సహాయకులు, ఇతర మార్గాలను చూడాలని విజ్ఞప్తి
- యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సర్కారు ఒత్తిడి
- రాష్ట్రంలోని 2,601మంది ఏఈవోల్లో ఆందోళన

› 7



## నిర్మల, నడ్డాపై ఎఫ్‌ఐఆర్

- కంపెనీలను బెదిరించి ఎన్నికల బాండ్లు కొనిపించారని ఫిర్యాదు
- బీజేపీ నేతలకూ ప్రమేయం..8 వేల కోట్ల దోపిడీ జరిగిందని ఆరోపణ
- మార్చిలోనే ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం..
- కోర్టు ఆదేశాలతో స్పందన

› 11